కరువు నేలను సస్యశ్యామలం చేస్తాం

- నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కోదాడ : మోతె మండల కరువు నేలను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. గురువారం మోతె మండల పరిధిలో రాఘవాపురం ఎక్స్ రోడ్డులోని పీఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో మోతె ఇరిగేషన్ ప్రాజెక్టుపై నీటి పారుదల శాఖ అధికారులు, రైతులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు చివరి ప్రాంతమైన మోతె మండలానికి సాగునీరు సదుపాయం కల్పించేందుకు పాలేరు, మున్నేరు, సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు రూ.244కోట్లు ఖర్చు అవుతుందన్నారు. అనంతరం మోతె మండల కేంద్రంలో 12 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. విభళాపురం గ్రామం నుంచి నాయకన్‌గూడెం వరకు రూ. 3.5 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సీఈ రమేష్‌బాబు, ఎస్ఈ శివధర్మతేజ, ఆర్డీఓ వేణుమాధవ్, పీఆర్ ఈఈ వెంకటయ్య, తహసీల్దార్ వెంకన్న, సీడీపీఓ శ్రీవాణి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో నంబర్ వన్

చిలుకూరు: విద్యా, వైద్యం, రోడ్డు రవాణా లాంటి అన్ని రంగాల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజవర్గాలను దేశంలోనే నంబర్ వన్ స్థానాల్లో నిలబెడుతామని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం చిలుకూరు గ్రామ పరిధిలోని బేతవోలు క్రాస్ రోడ్డు వద్ద నుంచి బేతవోలు మీదుగా జెర్రిపోతులగూడెం వరకు రూ. 24కోట్లతో నిర్మించిన డబుల్ లైన్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ రామారావు, మాజీ ఎంపీపీలు నాగేంద్రబాబు, కోటయ్య, నాయకులు వెంకటేశ్వర్లు, హనుంతరావు, పాల్గొన్నారు.



చిలుకూరు : డబుల్ రోడ్డు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గుడిబండతో నాకు ప్రత్యేక అనుబంధం

కోదాడ : గుడిబండ గ్రామంలో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ మండలంలోని గుడిబండ గ్రామంలో రూ.20లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ఎమ్మెల్యే పద్మావతితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. 1994లో మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీచేసిన నాటి నుంచి గ్రామ ప్రజలు తన గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరప్రసాదరెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, సీతారాంరెడ్డి, శేషు, పాల్గొన్నారు.



మోతెలో అంగన్‌వాడీ భవనం ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి

క్లుప్తంగా

నేడు మంత్రి ఉత్తమ్ పర్యటన

గరిడేపల్లి : మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలంలో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని గానుగబండ, కల్మలచెరువు, పోనుగోడు, గడ్డిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసేందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

యూరియా కొరత లేకుండా చూడాలి

కోదాడ : రైతులకు యూరియా కొరత లేకుండా సరిపడా అందజేయాలని క్రిబ్‌కో ఎండీ ఎస్ఎస్ యాదవ్, చైర్మన్ సుధాకర్ చౌదరిలను కాపుగల్లు పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం కోరారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన క్రిబ్‌కో వార్షికోత్సవ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని వారికి విన్నవించారు. యూరియా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను ఆయన వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సన్మానించారు.

టేబుల్, కుర్చీ బహూకరణ

కోదాడ : చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయానికి స్థానిక భారత్ గ్యాస్ నిర్వాహకుడు కొల్లు శ్రీను గురువారం టేబుల్, కుర్చీ, గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్యాస్ పైపులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడయో గిరిబాబు మాట్లాడుతూ గ్రామ పంచాయితీకు ఫర్నిచర్ ఇవ్వడం, సిబ్బందికి పైపులు అందజేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, గ్రామ కార్యదర్శి షరీఫ్‌ద్దీన్, మాజీ ఎంపీపీ దొడ్డా సురేష్‌బాబు, చిలుకూరు పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జానార్దన్, మాజీ సర్పంచ్ కొడారు బాబు, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి ఇన్వర్టర్ అందజేత

హుజూర్‌నగర్ : పాలకవీడు తహసీల్దార్ కార్యాలయానికి రూ.30వేల విలువ గల విద్యుత్ ఇన్వర్టర్‌ను బొత్తలపాలెం గ్రామానికి చెందిన గజ్వెల్లి వెంకటేశ్వరరావు విరాళంగా అందజేశారు. వెకటేశ్వరరావు తన తల్లిదండ్రులు సైదయ్య, మట్టమ్మ జ్ఞాపకార్థం ఈ పరికరాన్ని అందజేసినట్లు తెలిపారు. కార్యాలయ అవసరాన్ని గుర్తించి ఇన్వర్టర్‌ను, సంబంధించిన సామగ్రిని గురువారం తహసీల్దార్ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కారు ఢీకొని గేదె మృతి

కోదాడ : మోతె మండలంలో హుస్సేనా బాద్ గ్రామానికి చెందిన ఏపూరి రాములు గురువారం తన గేదెలను మేపుకొని తిరిగి ఇంటికి వెళ్తూ హైదరాబాద్–ఖమ్మం జాతీయ రహదారి (365 బీబీ)ని దాటుతుండగా హైదరాబాద్ వైపు నుంచి ఖమ్మం వైపునకు వెళ్తున్న గుర్తు తెలియని కారు గేదెను ఢీకొనడంతో గేదె అక్కడికక్కడే మృతిచెందింది. తమ కుటుంబ పోషణకు ఆధారమైన గేదె కారు ప్రమాదంలో మృతి చెందిందని యజమాని ఆవేదన వ్యక్తం చేశాడు. గేదె విలువ సుమారుగా రూ.80వేల వరకు ఉంటుందని రైతు పేర్కొన్నాడు.

ఘనంగా పండిట్ దీన్ దయాళ్ జయంతి



నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పండిట్ దిన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని నేరేడుచర్ల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నాగయ్య, రాంమ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, రాము, వెంకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

కోదాడ : కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం శివారులో ఉన్న సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముంద్ర రాముడు, ధనలక్ష్ములు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారావు, సాయి శర్మ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కొనసాగుతున్న 'స్వచ్ఛతా హీ సేవా'



హుజూర్‌నగర్ : మహాప్రస్థానం రోడ్డులో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని 15, 16వ వార్డులలో గురువారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీను రైస్ మిల్లు నుంచి మహాప్రస్థానం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలు తొలగించారు. శుభ్రం చేసిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ అనే నినాదంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, కార్యాలయ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎకలాస్‌ఖాన్‌పేటలో శ్రమదానం

నడిగూడెం : మండల పరిధిలోని ఎకలాస్‌ఖాన్‌పేటలో స్వచ్ఛత హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ సీసాలు వేరి, చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ కుమారి, పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందజేయాలని రైతుల ధర్నా



మఠంపల్లి : పీఏసీఎస్ గోదాం వద్ద ధర్నా చేస్తున్న రైతులు



మునగాల : కొక్కిరేణి పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులుదీరిన రైతులు

మఠంపల్లి : మండలం కేంద్రంలోని పీఏసీఎస్ గోదాం వద్ద గురువారం యూరియా కోసం రైతులు తరలివచ్చారు. దీంతో ఆ గోదాం మూసివేయంతో రైతులు ధర్నా దిగారు. దీంతో పీఏసీఎస్ సిబ్బంది గోదాం వద్దకు చేరుకొని గోదాంలో నిల్వ ఉన్న 70బస్తాల యూరియాను రైతులకు ఒక్కొక్కరికి ఒకటి చొప్పున అందజేశారు.ఈ సందర్భంగాసేవాలాల్‌సేవా సమితి రాష్ట్ర నాయకులు సపావట్‌సుమన్ నాయక్ స్థానికంగా మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు సపావట్ రాములునాయక్, నరసింహ్మ, క్రిష్ణా,శ్రీను, బుద్దా, లక్ష్మీ, గోవిందమ్మ, హుస్సేన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం బారులు

మునగాల: యూరియా కొరత రైతులు నేటికి ఇక్కట్లకు గురవుతూనే ఉన్నారు. తాజాగా గురువారం మండలంలోని కొక్కిరేణి పీఏసీఎస్‌కు యూరియా లోడు రావడంతో రైతులు సొసైటీ ముందు క్యూ కట్టి బారులుదీరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో యూరియా సరఫరా చేయకుండా ఇబ్బందులకు గురుచేయడం సబబు కాదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు పూర్తిస్థాయిలో యూరియా సరఫరా చేయాలని కోరారు.

డప్పుకొట్టే, చెప్పులు కుట్టే వారికి పింఛన్లు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు బాబు మాదిగ

హుజూర్‌నగర్ : డప్పుకొట్టే, చెప్పు కుట్టే దళితులకు ప్రభుత్వం ఫించన్ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింత బాబు మాదిగ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ లో నిర్వహించిన ఆసంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు తమ తాతల కాలం నుంచి వారసత్వంగా కులవత్తిని నమ్ముకున్నారన్నారు. దానిలో భాగంగానే గ్రామాల్లో దళితులు డప్పు కొడుతూ చెప్పులు కుట్టుకుంటూ జీవనోపాధిని సాగిస్తున్నారని తెలిపారు. కులవృత్తులను నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకునే దళితులని ప్రభుత్వం గుర్తించి వారికి పింఛన్‌సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసంఘ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, మేళ్లచెరువు ముక్కంటి, నాయకులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ఖమ్మం లీగల్ : చోరీకి పాల్పడే సమయంలో మహిళను హత్య చేసిన ఘటనలో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ ఖమ్మం జిల్లా రెండో అదనపు న్యాయవాది వెంపటి అపర్ణ గురువారం తీర్పు వెల్లడించారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లికి చెందిన షేక్ జాన్‌బీ కోదాడ క్రాస్ వద్ద రోడ్డు పక్కన గుడిసె వేసుకొని మేకలు, కోళ్లు పెంచి అమ్ముతూ జీవనం సాగిస్తోంది. ఈక్రమాన 2022 ఫిబ్రవరి 24న చోరీ చేయడానికి వచ్చిన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెల్దండకు చెందిన పర్వతం వెంకన్న ఆమె గొంతు కోసి రెండు మేకలు ఎత్తుకెళ్లాడు. మరుసటి రోజు ఉదయం ఖమ్మం గాంధీ బొమ్మ సెంటర్‌లో మేకలను అమ్ముతుండగా స్థానికులు గుర్తించి జాన్‌బీ కుమారుడు రఫీకి సమాచారం ఇచ్చారు. దీంతో రఫీ తన తల్లి ఉండే గుడిసె వద్దకు వెళ్లగా గొంతు కోయబడి రక్తపు మడుగులో చనిపోయి ఉంది. ఈమేరకు ఖమ్మం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వెంకన్నపై హత్య కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం నిందితుడికి యావజ్జీవ జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.శంకర్ వాదించగా, సిబ్బంది శ్రీకాంత్, ఎస్.డీ.యూసుఫ్ సహకరించారు.

కోడి పుంజుకు ఆపరేషన్

కోదాడ : కోడి పుంజుకు కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో శస్త్రచికిత్స చేసి దాని ప్రాణాలు కాపాడారు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య. వివరాలలోకి వెళ్తే సూర్యాపేట పట్టణానికి చెందిన వెంకన్న కోడిపెట్టలను సాధుతున్నాడు. ఆ క్రమంలో వాటికోసం తెచ్చిన కోడిపుంజు ఎనిమిది నోజులు మేత మేయకపోవడంతో సూర్యాపేట ప్రాంతీయ పశువైద్యశాలలో చికిత్స చేయించాడు. పుంజు ఆరోగ్యంలో ఎలాంటి మార్పులేకపోవడంతో అక్కడి వైద్యులు కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకొచ్చారు. దానిని పరీక్షించి మెడ(బొరిగె) ఉబ్బినట్లు గుర్తించారు. తర్వాత శస్త్రచికిత్స చేసి బొరిగెలో పేరుకపోయిన ప్లాస్టిక్, వడ్లగింజలతో పాటు పలు రకాల 250గ్రాముల వ్యర్థాలను తొలగించి దాని ప్రాణాలు కాపాడారు. శస్త్ర చికిత్సలో సిబ్బంది చంద్రకళ, అఖిల్ , సాగర్‌లు ఉన్నారు.

షేక్ బాలసైదా మృతి బీఆర్‌ఎస్‌కు తీరనిలోటు

మునగాల : మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ నాయకుడు షేక్ బాలసైదా అకాల మృతి ఆపార్టీకి తీరని లోటని కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మలయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం అనారోగ్యానికి గురై మృతిచెందిన బాలసైదా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి గ్రామంలో బీఆర్‌ఎస్ పురోభివృద్ధికి ఎనలేని కృషిచేశాడన్నారు. షేక్ బాలసైదా కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉపేందర్‌రావు, మండల పార్టీ నాయకులు ఎల్‌పి.రామయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా ఉన్నారు.

భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న సీఐ చరమంద రాజు

హుజూర్‌నగర్ : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ చరమంద రాజు హెచ్చరించారు. గురువారం హుజూర్ నగర్ పరిధిలో గల మాధవరాయని గూడెం స్టేజ్ దగ్గర బస్తీ దవాఖానకు కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరాయని గూడెంకు చెందిన కొందరు రెండు వర్గాలుగా ఏర్పడి దేవుడు పేరుతో ఆ స్థలాన్ని ఆక్రమించాలనే ఉద్దేశ్యంతో వివాదాలు సృష్టించుకుంటూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నారని తెలిపారు. ఆ రెండు వర్గాల వారిపై కేసు నమోదు చేసి సత్ప్రవర్తన కలిగి ఉండాలని 12 మందిని హుజూర్‌నగర్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖానా డాక్టర్ సుప్రియా, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : నేరేడుచర్ల మండలం జానదినలదిన్న గ్రామానికి చెందిన కార్పెంటర్ కేశవరపు శ్రీనివాస్‌కు గతేడాది జరిగిన ప్రమాదంలో కూడి కాలుని కోల్పోయాడు. గురువారం హుజూర్‌నగర్ బీఆర్‌ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ ఆయను పరామర్శించారు. అనంతరం రూ.10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. అదే విధంగా శ్రీనివాస్ కుమార్తెకు పండుగ సందర్భంగా కొత్త దుస్తులు, స్వీట్లను అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నాగార్జున, లయన్స్‌క్లబ్ మాజీ అధ్యక్షుడు రామస్వామి, సుబ్బారెడ్డి ఉన్నారు.

కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా రాజశేఖర్‌రెడ్డి



మేళ్లచెరువు : మండలకేంద్రానికి చెందిన వట్టె రాజ శేఖర్‌రెడ్డి కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. తండ్రి చిన్నతనంలోనే మృతిచెందగా తల్లి విద్యావలంటీర్‌గా విధులు నిర్వహిస్తు ఇద్దరు కుమారులను కష్టపడి చదివించింది. రాజశేఖర్‌రెడ్డి పదో తరగతి వరకు మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో, బాసర త్రిపుల్‌ఐటీలో బిటెక్ పూర్తిచేశాడు. పదేళ్లుగా వివిధ పోటీ పరీక్షలు సొంతంగా చదువుతూ రాశాడు. ఇటీవల గ్రూప్ 4 ఫలితాల్లో ర్యాంకు సాధించి కోదాడ మున్సిపల్ వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గ్రూప్ –1 సాధించి కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్‌గా ఎంపికకావడంపై గ్రామస్తులు రాజశేఖర్‌రెడ్డిని అభినందించారు.

గ్రూప్1 ఆఫీసర్లుగా ఎంపికైన అభ్యర్థులకు సన్మానం





తహసీల్దార్ ఎం నాగార్జున రెడ్డి, యరగాని నవీన్ కుమార్‌లను సన్మానిస్తున్న నాగన్న, తదితరులు

హుజూర్‌నగర్ : గ్రూపు 1 ఆఫీసర్లుగా ఎంపికై స్థానిక తహశీల్దార్ ఎం నాగార్జున రెడ్డి, పట్టణానికి చెందిన యరగాని నవీన్ కుమార్‌లను బిఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అజ్మతుల్లా, ఎం రాములు, వై శ్రీనివాస్, వై భిక్షం, వై గురవయ్య, సైదులు, వీరబాబు, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

దాచారం వాసికి డాక్టరేట్



శ్రీనివాసచారి

హుజూర్‌నగర్ : నేరేడుచర్ల మండలంలోని దాచారం గ్రామానికి చెందిన మల్లోజు శ్రీనివాసాచారి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పట్టా పొందాడు. ఉస్మానియా యూనివర్సిటీలోని హెచ్ఓడీ బి. విజయ పర్యవేక్షణలో 'రైటర్స్ యాస్‌ఏ యాక్టివిటీస్ ఏ స్టడీ ఆఫ్ ఎలక్టెడ్ వర్క్'పై పరిశోధన నిర్వహించాడు. ప్రస్తుతం శ్రీనివాసాచారి నకిరేకల్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రభుత్వమే కాపాడాలి

మఠంపల్లి : రాష్ట్రంలో లంబాడా గిరిజనులు, ఆదివాసీల మధ్య ఎలాంటి వివాదం తలెత్తకుండా గిరిజనుల ఆత్మగౌరవం దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని సూర్యాపేట జిల్లా సేవాలాల్ సేనా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు నాగేశ్వరరావు నాయక్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని జామ్లాతండాలో ఈనెల 26న హుజూర్‌నగర్‌లో నిర్వహించనున్న గిరిజనుల ఆత్మగౌరవ ర్యాలీ జయప్రదానికై నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. మండలంలోని గిరిజనులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలు, బాబు, పాండు, చందర్‌రావు ఆ సంఘం నాయకులు తదితరులున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



చిలుకూరు : మిట్స్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు



గరిడేపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గరిడేపల్లి : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కీతవారిగూడెం, పోనుగోడు, గడ్డిపల్లి, సర్వారం, కల్మలచెరువు, గానుగబండతో పాటు పాలు గ్రామాల్లో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయ. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఐదో రోజు పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

'మిట్స్'లో బతుకమ్మ సంబరాలు

చిలుకూరు: మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలతో బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మధిర ప్రీతీరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ చిర్రా కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ బద్రంరాజు రాము, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ నబీ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

హుజూర్‌నగర్ : నేరేడుచర్ల మండలంలోని జానలదిన్న గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో చేపట్టనున్న పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి శంకుస్థాపన చేవారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను, ఏపీఓ శేఖర్ పాల్గొన్నారు.


వైభవంగా వారాహి అమ్మ వారి విగ్రహ ఊరేగింపు

హుజూర్‌నగర్ : నేరేడుచర్లలోని శ్రీవిజయ దుర్గ ఆలయంలో ఈనెల 27న శ్రీవారాహిదేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన సందరర్భంగా గురువారం వారాహిదేవి అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రధాన పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాగండ్ల శ్రీధర్, సూరిబాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ రెడ్డి, శ్రీను, శంకర్‌రెడ్డి, మాశెట్టి మోహన్, కిశోర్, నాగయ్య, భాస్కర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కాత్యాయనిగా దుర్గామాత దర్శనం



కోదాడ : విజన్ జూనియర్ కళాశాలలో అమ్మవార్ల వేషధారణలో విద్యార్థినులు



మేళ్లచెరువు : వనదుర్గాలయంలో కాత్యాయనిగా అమ్మవారు



మఠంపల్లిలో..



గరిడేపల్లి : కీతవారిగూడెంలో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు



హుజూర్‌నగర్ : శ్రీ కాత్యాయని అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు